# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 26 జూన్ 2025


## ప్రజల అభ్యర్థనలకు మంత్రి హామీ

### రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

**రాయచోటి, జూన్, 25 ప్రభాతవార్త**



రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు మంత్రి ని కలిసి తమ సమస్యలు వినిపించి పలు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదేవిధంగా తమ వద్ద ఉన్న ఆర్జీలను వెంటనే స్పందిస్తూ అర్జీలపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## ఆవుకు శస్త్ర చికిత్స చేసి మామిడి టెంకలను తీసిన పశువైద్యాధికారి

**చిన్నమండెం జూన్ 25 ప్రభాత వార్త:**



మండలంలోని వండాడి గ్రామం కదిరి వాండ్ల పల్లి లో వెంకట్రామిరెడ్డికి చెందిన ఆవు మామిడికాయలు తిని అనారోగ్యానికి గురి అయినది. వైద్యం చేసిన ఉపయోగం లేకపోవడంతో చిన్నమండెం పశువైద్యాధికారి డా భాస్కర్ ఆవు కి శత్ర చికిత్స చేసి 10 పైన మామిడి టెంకలు తీయడం జరిగింది.పశువు ఆరోగ్యం గా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు ఎక్కువ మొత్తం లో మామిడి కాయలు పెట్టవద్దని తెలియచేసారు.రైతు డాక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే కుటుంబం...వేర్వేలు పార్టీలు



కడప రాజకీయాల్లో 'నయా ట్రెండ్'...

మొన్న వైఎస్ కుటుంబం...

నిన్న రాజగోపాల్ రెడ్డి 'ఫ్యామిలీ'...

నేడు 'సుగవాసి' కుటుంబం



**రాష్ట్ర రాజకీయాలను శాసించిన కడప రాజకీయాల్లో నయాట్రెండ్ ప్రారంభమైంది. కడప గడపలో కొత్త రాజకీయ పోకడలు ఊపందుకొన్నాయి. కట్టె కాలేంత వరకు ఒకే జెండా...ఒకే పార్టీ... అంటూ నినదించిన పాత తరం నేతల నైతిక విలువలను కొత్త తరం నేతలు సవాల్ చేస్తున్నారు. రాజకీయ మనుగడ కోసం ఎవరి దారి వారిదే అంటున్నారు. ఒకే ఫ్యామిలీలో ఎవరి జెండా వారిదే, ఎవరి అజెండా వారిదే. రాజకీయాల్లో శాశ్విత శత్రుత్వం, శాశ్విత మిత్రుత్వం ఎలా ఉండదో కుటుంబంలో కూడా ఒక పార్టీలోనే అన్నదమ్ములు కలిసి ఉండాల్సిన అవసరం ఏముందంటున్నారు. రాజకీయ ఆధిపత్యం కావచ్చు, స్వార్ధ రాజకీయ మనుగడ కావచ్చు. పరిస్థితులకు తగినట్లు నిర్ణయాలు, శత్రువుకు శత్రువు మిత్రుడు అవుతున్నాడు. ఒక పార్టీలో ఉంటూ ప్రత్యర్థి పార్టీపై అస్త్రాలు సంధించిన నేతల మాట పార్టీ మార్పుతో మాట కూడ మారిపోతుంది, బాట మారిపోతుంది. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనాలను శాసించిన కడప పేరు వినిపిస్తే చాలు హడల్. అలాంటి జిల్లాలో కొత్త సరికొత్త రాజకీయాలకు వేదికగా మారుతోంది. కడప 'నయా ట్రెండ్ పాలిటిక్స్' పై 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనమిది...**

**రాజంపేట, జూన్ 25, ప్రభాతవార్త:**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత వారసునిగా వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏకంగా తండ్రి కొనసాగిన పార్టీని కాదని సొంత పార్టీ పెట్టారు. వైఎస్ తర్వాత జిల్లా రాజకీయాల్లో అంతటి స్థాయిలో ప్రభావం చూపిన వైఎస్ సోదరుడు వివేకానంద రెడ్డి అన్న కుమారుడు జగన్ వెంట నడిచారు. ఆ తర్వాత జగన్, వివేకా మధ్య పలు కారణాలతో విభేధాలు పొడచూపాయి. అంతే కాదు వైఎస్ బిడ్డలైన జగన్, షర్మిల మధ్య కూడ విభేదాలు రచ్చకెక్కాయి. ఫలితంగా జగన్ ను వీడి వివేకా, షర్మిల వైఎస్ బాటలో నడిచారు. ఇకపోతే జిల్లా రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన లక్కిరెడ్డి పల్లె మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో సుధీర్ఘ కాలం ఉన్నారు. ఆ తర్వాత వైఎస్‌తో విభేదించి తెలుగుదేశం పార్టీలో చేరారు. తండ్రి బాటలోనే కుమారుడు రమేష్ రెడ్డి కూడ టిడిపిలోనే చేరారు. శాసనసభ్యునిగా కూడ గెలుపొందారు. తర్వాత వ్యాపారాలు మాత్రమే చూసుకునే తనయుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి(వాసు) 2019 ఎన్నికల నాటికి అన్నకు సమాంతరంగా రాజకీయాల్లో క్రియాశీలకంగా మారారు. చంద్రబాబుకు సన్నిహితంగా మారారు. ఆ క్రమంలోనే వాసుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించారు. అయితే 2024 ఎన్నికల్లో రాయచోటి టికెట్ ఆశించిన రమేష్‌కుమార్ రెడ్డికి చంద్రబాబు అవకాశం ఇవ్వలేదు. అప్పటికే రెండు సార్లు అవకాశం కల్పించిన గెలవలేక పోవడంతో టికెట్ ఇచ్చేందుకు నిరాకరించారు. వారి కుటుంబంలోనే వాసు సతీమణి, కడప ఎమ్మెల్యే మాధవికి అవకాశం కల్పించారు. దీంతో రమేష్ రెడ్డి ఆగ్రహంతో తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. జగన్‌ను కలిసి వైసీపీలో చేరారు.ప్రస్తుతం ఇద్దరు అన్నదమ్ములు రాజకీయంగా బద్ధ శత్రువులు అయ్యారు.ఇకపోతే రాయలసీమ లోనే బలిజ సామాజిక వర్గంలో టైగర్‌గా పిలిచే రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కూడ ఓడించి స్వతంత్ర అభ్యర్థిగా రాయచోటిలో గెలిచిన ప్రజా నాయకుడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత పార్టీలోనే కొనసాగారు. రాజంపేట ఎంపీగా ఒక మారు, రాయచోటి శాసనసభ్యునిగా 4సార్లు గెలుపొంది రాయచోటి అంటే పాలకొండ్రాయుడు అనేలా చేశారు. అయితే వివిధ కారణాలతో పాలకొండ్రాయున్ని కూడ కాదని ఆయన వారసులని కాదని నియోజికవర్గాల పునర్విభజన తర్వాత చంద్రబాబు నాయుడు రాయచోటిలో రమేష్ రెడ్డికి అవకాశం కల్పించారు. అయినా సుగవాసి పార్టీని వీడలేదు. అయితే టీడీపీ హయాంలో సుగవాసి చిన్న కుమారుడు ప్రసాద్ బాబుకు టీటీడీ పాలకమండలి సభ్యునిగా అవకాశం కల్పించారు. ఆ తర్వాత కూడ రాజకీయంగా వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు పదేళ్ల కాలం జగన్ హయాంలో 5ఏళ్లు రాజకీయంగా పలు ఆటుపోట్లు ఎదుర్కొన్న సుగవాసి మాత్రం టీడీపీని వీడలేదు. ఒక దశలో తనయులు రాజకీయ మార్పుపై ఒత్తిడి తెచ్చారని కూడ ప్రచారం జరిగింది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు తన తండ్రి కట్టే కాలేంత వరకు పార్టీ మారకూడదని చెప్పారని వెల్లడించిన విశయం తెలిసిందే. అయితే అనుకోని విధంగా 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్తిగా బాల సుబ్రమణ్యంను ప్రకటించిది. అయితే ఊహించని రీతిలో కూటమి ఏర్పడటం, పొత్తులో భాగంగా రాజంపేట పార్లమెంట్ స్థానం బీజేపీకి కేటాయించడంతో బాల సుబ్రమణ్యంకు నిరాశ ఎదురైంది. అయితే చంద్రబాబు బలిజ సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఉన్న రాజంపేట అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని సూచించారు. చంద్రబాబు సూచన మేరకు రాజంపేట నుంచి గత ఎన్నికల్లో పోటీ చేయడం బాల సుబ్రమణ్యం పరాజయం కావడం జరిగింది. బాల సుబ్రమణ్యం ఓడిపోయిన పార్టీ అధికారంలోకి వచ్చింది. కొతకాలం బాల సుబ్రమణ్యం ఓడిపోయిన క్రీయాశీలకంగానే పనిచేశారు. అయితే పార్టీ సంస్థాగతంగా తన మాట చెల్లుబాటు కావడం లేదని అధికారులు మాట వినడం లేదని కొంతకాలం రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఆ తర్వాత పూర్తిగా రాజంపేటకు కూడ రావడం మానేశారు. అయితే ఊహించని విధంగా ఆయన వైసీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. తన అన్న బాల సుబ్రమణ్యం వైసీపీలో చేరాలనుకోవడం ఆయన వ్యక్తిగత నిర్ణయం అని సోదరుడు ప్రసాద్ బాబు తేల్చి చెప్పారు. ఏది ఏమైతేనేం బాల సుబ్రమణ్యం బుధవారం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రసాద్ బాబు మాత్రం టీడీపీలోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. అయితే ఒకటి మాత్రం ప్రసాద్ బాబు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. అదేంటంటే రాజకీయంగా తమను అనగదొక్కడం, ఇబ్బంది పెడుతున్న వారిని భవిష్యత్తులో వదిలే ప్రసక్తే లేదని కూడ ఓ హెచ్చరిక చేశారు. ఏదిఏమైతేనేం సుగవాసి కుటుబంలో అన్న వైసీపీలో, తమ్ముడు టీడీపీలో కొనసాగనున్నారు. భవ్యిత్తులో వీరి అజెండా ఏమిటి, రాజకీయ ప్రత్యర్థులపై ఎలాంటి వైఖరిని అబవలంభిస్తారన్నది వేచి చూస్తే కానీ తెలియదు. అధికారం శాశ్వితం కాదు, రక్త సంబంధమే శాశ్వతం. వైఎస్ కుటుంబం అయినా రాజగోపాల్ రెడ్డి కుటుంబం అయినా పాలకొండ్రాయుడు కుటుంబం అయినా భవిష్యత్తులో వారసుల రాజకీయ ప్రస్థానం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## పంట సాగులో మెలకువలు తప్పనిసరి

**చిట్వేలి, జూన్ 25, ప్రభాతవార్త:**




రైతులు పంట సాగులో మెలకువలు పాటించడం ద్వారా ఖర్చు ఆదా చేయవచ్చని మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధి లోని సిఎం రాచపల్లి, నాగవరం వడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ చీడపీడల నివారణకు ప్రతి రైతు విధిగా పంట మార్పిడిని పాటించాలన్నారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా బహుళ అంతర పంటల సాగును కొనసాగించాలన్నారు. వరి సాగులో కాలి బాటలతో తెగుళ్లను నివారించవచ్చని, దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ తప్పనిసరిగా వేయాలన్నారు. నారు కొనలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు నుంచి రక్షణ పొందవచ్చునారు. బొప్పాయి లో పూత రాలడం తగ్గించడానికి 13045 ను 10 గ్రాములు లీటర్ నీటికీ చొప్పున పిచకారి చేయాలనీ సూచించారు. తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని ఏవో సుధాకర్ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఎ వెంకటాద్రి, రామాంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సియంను కలిసిన కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్

**బద్వేల్ అర్బన్ జూన్ 25: ప్రభాతవార్త :**



నూతన పాలనకు మార్గదర్శకుడైన, అభివృద్ధికి చిహ్నామైన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతి, రైతు సంక్షేమంపై కీలక చర్చలు జరిపారు. సహకార వ్యవస్థను బలోపేతం చేయడంలో కూటమి ప్రభుత్వం ఉమ్మడి కడప జిల్లాకు ప్రత్యేక నిధుల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడును ఆయన కార్యాలయంలో కలిసి బ్యాంక్ కార్యకలాపాలు తదితర పలు విషయాలపై చర్చించారు. సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు బీమా చేయించుకోవాలి

**బద్వేల్ అర్బన్ జూన్ 25 ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పీయంజేజేబివై) అనే ప్రభుత్వ పథకంగా ప్రతి సంవత్సరం జీవిత బీమా కవరేజీ తక్కువ ప్రీమియంతో అందించడం జరుగుతుందని ఏపీజీపి ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, సర్పంచ్ వెంకటమ్మ, సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ హరికృష్ణ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు సిద్ధారెడ్డి, ప్రసాద్, నాగలక్ష్మి, మండల అధ్యక్షుడు ఉప్పత్తి రామకృష్ణారెడ్డి, గోపాల్, తిరుపాల్ తెలిపారు, ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు ఈ పథకానికి అర్హులవుతారు అన్నారు,కావున ప్రతి సంవత్సరం 436 ప్రీమియం చెల్లించి బీమాను నమోదు చేసుకోవాలన్నారు, ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లయితే వారి నామినీకి రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందన్నారు, ఇటీవల అట్లూరు మండలం మన్యం మారిపల్లె పార్వతీపురం కు చెందిన చెట్ల పోలయ్య గుండెపోటుతో మృతి చెందడం వలన వారి నామిని అయిన వారి భార్య భాగ్యమ్మ కు రెండు లక్షల రూపాయలు బీమా కింద మంజూరు అయిందన్నారు, కావున ఈ బీమాను ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

# నందలూరు, తాళ్లపాక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



తాళ్లపాక బ్రహ్మోత్సవాలపై పరిశీలిస్తున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం



సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలపై అధికారులతో మాట్లాడుతున్న జేఈవో వీరబ్రహ్మం

**రాజంపేట,జూన్25 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రసిద్ధి చెందిన నందలూరు సౌమ్యనాథ్ స్వామి ఆలయంలోనూ,, పద కవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకలోని ఆలయాలలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం ఆదేశించారు. బుధవారం అధికారులతో కలిసి ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నందలూరు, తాళ్లపాకలలో పరిశీలించారు.అన్నమయ్య జిల్లా నందలూరులో శ్రీ సౌమ్యనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 05 నుండి 13వ తేదీ వరకు, తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ సిద్ధేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 06 నుండి 15వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయన్నారు. ఈ సందర్భగా నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు జూలై 04వ తేదీన, తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయాల బ్రహ్మోత్సవాలకు జూలై 05న అంకురార్పణ జరుగనుందన్నారు.తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో జూలై 06న ఉదయం 9 నుండి 10 గంటల మధ్య సింహ లగ్నంలో, శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి ఆలయంలో జూలై 06న ఉదయం 6.16 గం.లకు ధ్వజారోహణంతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమవుతాయన్నారు. నందలూరు, తాళ్లపాక ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టినట్లు టిటిడి జేఈవో వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహన సేవలలో సమయ పాలన పాటించాలని కోరారు. ఆలయ పరిసరాలలో ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు దర్శనం, తాగునీరు, ప్రసాదాలు పంపిణీలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నందలూరు, తాళ్లపాకలలో ఆకట్టుకునేలా విద్యుత్ , పుష్ప అలంకరణలు చేపట్టాలన్నారు. ఈ మూడు ఆలయాల్లో కళ్యాణోత్సవాలకు విచ్చేసే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహన సేవలో భక్తులను ఆకట్టుకునేలా కళాబృందాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజూ హరికథలు, ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, డిప్యూటీ ఈవోలునటేష్ బాబు, శివప్రసాద్, ప్రశాంతి, డిఎఫ్వో ఫణికుమార్ నాయుడు, పట్టణీకరణ నిపుణులు రాముడు, ఇతర అధికారులు, సౌమ్యనాథ స్వామి, చెన్నకేశవ స్వామి, సిద్దేశ్వర స్వామి ఆలయాల అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు.

**చిట్వేలి,జూన్ 25,ప్రభాతవార్త:**



అమావాస్య సందర్భంగా స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు మృత్యుంజయ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,పూజలు, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. మెడలో నిమ్మకాయల మాల, చేతిలో ఖడ్గం, మోముపై రౌద్రాన్ని ప్రదర్శించే అమ్మవారి రూపాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తదుపరి సామూహిక కుంకుమార్చనను చేపట్టారు.ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

### బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

## ట్రిబుల్ ఐటీకి 6,గురు ఎంపిక హర్షనియం

**బద్వేల్ అర్బన్ జూన్ 25 ప్రభాత వార్త :**

శ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీకి 6, మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి తెలిపారు, ఇందులో భాగంగా అధికారి దక్షిత నూజివీడు, తుడుమెళ్ళ నాగశ్రీ నిత్య నూజివీడు, తన్వీరుల్ హసన్, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) ఎస్ ఇంతియాజ్ ఒంగోల్, పి గణేష్ ఒంగోలు, ఎంపిక కావడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు, తమ పాఠశాలలో విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం అభినందనీయమన్నారు, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు, అప్పుడే తమ తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి గుర్తింపు తెచ్చిన వారవు తారన్నారు, పాఠశాలలో ఉపాధ్యాయులు నిరంతరాయంగా విద్యా బోధన చేయడం వలనే అత్యుత్తమ ఫలితాలు సాధించి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం జరిగిందన్నారు, అనంతరం పలువురు విద్యార్థులను వారు అభినందించారు



# నాటు తుపాకితో అడవి జంతువులను వేటాడుతున్న వ్యక్తి అరెస్ట్

**మైదుకూరు, జూన్ 25, ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట రేంజ్ పరిధి, గంగాయపల్లి బీట్ జాండ్లవరం గ్రామ వాస్తవ్యులు సమీప అటవీ ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాలుగా నాటు తుపాకీ ఉపయోగిస్తూ అడవి జంతువుల వేట చేస్తున్నారు. ఈ సమాచారం పై ఫారెస్ట్ అధికారులు కొన్ని నెలలుగా వారి పైన నిఘా ఉంచి 24.06.25 వ తేదీన ముద్దాయిల ను పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిలో ఒకరు దొరికినట్టు తెలిపారు .అతని తో పాటు నాటు తుపాకీ, మందు గుండు సామగ్రి తో పాటు అదుపు లోకి తీసుకున్నట్లు మీడియాకు తెలిపారు. ముద్దాయిని బుధవారం రిమాండ్ పంపినట్లు తెలిపారు. అడవి వన్య ప్రాణుల వేట తీవ్రమైన నేరంగా పరిగణిస్తూ ముద్దాయిలకు శిక్షలు పడే లాగ చర్యలు ఉంటాయని ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రణీత్ రావు ఈ సందర్భంగా తెలిపారు. మైదుకూరు మండలం చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో ఇంకా ఇటువంటి నేరాలకు పాల్పడే వారు ఎవరైనా ఉంటే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వవలసినదిగా కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్ భాష డిఆర్వో,సురేఖ ఎఫ్ బి ఓ,సునీత ఏ బి ఓ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోపణలపై ప్రమాణం చేయడానికి సిద్ధమే




ప్రొద్దుటూరు జూన్ 25 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి చేస్తున్న అవినీతి ఆక్రమణలు పై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని ఆయన ఎప్పుడు వచ్చినా కాణిపాకం వెళ్లి ప్రమాణం చేయడానికి తమ కుటుంబ సభ్యులను సిద్ధంగా ఉన్నామని ప్రొద్దుటూరు మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనపై పలు విమర్శలు చేశారని, తాను 2002లో తిరుపతిలో సర్వెంట్‌గా పని చేశానని, 1997లో తాను సోములవారిపల్లె పంచాయతీ లో కరస్పాండెంట్ గా స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారని, 2006 ఎన్నికలలో తనకు ఎంపీటీసీగా అవకాశం ఇవ్వాలని చూసి తర్వాత పలు కారణాల వలన ఇవ్వలేని కారణంగా ఆయనే తనకు రేషన్ డీలర్‌గా అవకాశం కల్పించడంతో పాటు తన షాపు ని ప్రారంభించారని గుర్తు చేశారు. తరువాత కాలంలో తాను తన సతీమణి సోములవారిపల్లె పంచాయతీ సర్పంచిగా పనిచేశామని, ప్రస్తుతం ఎంపిపి గా వున్నానని, తాను అవినీతి కి పాల్పడే వ్యక్తిని కాదని, అనుమానం వుంటే ఆయన సన్నిహితుడు జనార్ధనరెడ్డి ద్వారా తెలుసుకోవాలని శివచంద్రారెడ్డికి సూచించారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో సామాన్య ప్రజలు తమ స్థలాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. శివచంద్రారెడ్డి తనపై చేసిన ఆరోపణలపై ఆయన కాణిపాకమే కాక మరో చోట అయినా ప్రమాణం చేస్తే కుటుంబ సభ్యులమంతా ప్రమాణానికి సిద్ధమని తెలిపారు. స్థలం, తేదీ, సమయం ఆయనే తెలపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సతీమణి, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, కుమారుడు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు, డోర్ డెలివరీ

రైల్వే కోడూరు రూరల్ జూన్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధులకు రేషన్ షాప్‌ల నుండి నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ చేయాలని రైల్వేకోడూరు తాసిల్దార్ కే అమర్నాథ్ అన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించుకుంటే డీలర్లపై చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా రేషన్ డీలర్లు, విఆర్‌ఓ ల సమన్వయముతో చౌక దుకాణం ద్వారా వచ్చే సరుకులను విధిగా సంబంధిత వయోవృద్ధులకు వికలాంగులకు తప్పక పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు దర్బార్ భాష రాముడు అరవ వెంకటయ్య ఈశ్వరయ్య రఘుపతి సృజిని తదితరులు యజమానులు రాజమాణిక్యం ప్రకాష్ రావు, మండల కొండయ్య బచ్చు కుమార్, కలపాటి శ్రీధర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం




రైల్వే కోడూరు రూరల్ జూన్ 25 ప్రభాతవార్త

అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప వరమని రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని రాజా నగర్ నందు ఉన్న జనసేన కార్యాలయం నందు కొంతమంది ఆసుపత్రుల్లో చికిత్స పొంది వచ్చిన తరుణంలో అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా జనసేనని బాటలో సొంత నిధులతో 50 వేల రూపాయలు వంశీకృష్ణ కు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు, రైల్వేకోడూరు కస్తూరి సుబ్బరాయుడు కోడూరు పట్టణానికి చెందిన వ్యక్తికి 59వేల 520, సంగరాజు మంజుల, కోడూరు సూర్య నగర్ కు చెందిన మహిళకు 66వేల 713, ఎరగబోయిన సుహాసిని కోడూరు న్యూ కృష్ణ నగర్ కు చెందిన మహిళకు 30 వేల 786, పిడుగు జయలక్ష్మి కి వంటెల సిద్ధయ్య నగర్ 37,205, కానగల సాయి నరసింహ గాండ్ల వేదిక చెందిన యువకుడికి 70వేలు, పగడాల సుబ్బయ్య మైసూర్ వాడపల్లి నివాసి 30 వేలు, పోలా శ్రీనివాసులు శెట్టిగుంట లచ్చ 20, వేలు , అనంతరాజుపేట గ్రామ నివాసి కడప చలపతి 35వేలు చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ మాట్లాడుతూ సహాయనిధికి సహాయం చేయకుండా ఎన్నో తిప్పలు చేశారని అయితే తమది ప్రజా రంజక పాలన అని చెప్పిందే చేస్తామని కల్లబొల్లి మాటలు తమకు తెలియదని అన్నారు. నిరుపేదలు ఎన్నో ఆశలు పెట్టుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి ఎదురుచూస్తున్న సందర్భంలో వారికి తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. పేదలు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఆరోగ్యవంతంగా జీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి , జనసేన చెందిన తాతంశెట్టి నాగేంద్ర, మైసూర్ వారి పల్లి సర్పంచ్ సంయుక్త, మాజీ సర్పంచ్ కట్ట ఉమా, మాజీ సర్పంచ్ పుష్పలత, పీసీఎన్ బ్రదర్స్, వెంకటసుబ్బయ్య ముత్యాల కిషోర్, అడపాల ప్రేమ్, ముద్ద పోలు సభాపతి, సారధి, అమర్ సుబ్బరాయుడు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లారీలు ఢీకొని ఒక డ్రైవర్ మృతి మరో డ్రైవర్ కు గాయాలు

రామాపురం జూన్ 25 ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారి మండల పరిధి లోని ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో బుధవారం రెండు లారీలు ఢీకొని రోడ్డు ప్రక్క గుంతలో పడిపోవడంతో ఒక లారీ డ్రైవర్ అబు బకర్ (40) మృతి చెందాడు. మరో లారీ డ్రైవర్ అజర్ ఖాన్ తీవ్ర గాయాల పాలైనట్లు పోలీసులు తెలిపారు రాయచోటి వైపు నుండి ఎరువు లోడ్ తో కడప వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని రోడ్డు ప్రక్కగుంతలో పడిన సంఘటనలో రెండు లారీల డ్రైవర్లకు త్రీవ గాయలయ్యాయి ఇద్దరిని రాయచోటి ఆసుపత్రికి తరలించగా రాయచోటి నుండి ఎరువు లోడుతో వెళుతున్న లారీ డ్రైవర్‌అబుబకర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు మరో లారీడ్రైవర్ అజర్ ఖాన్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్టు పోలీసులు చెప్పారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మిగిలి ఉన్న సీట్లకు కౌన్సిలింగ్.

రామాపురం జూన్ 25 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశా ల కళాశాల5వ తరగతి లో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసి గ్రూపుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల26న 5వ తరగతి లో మిగిలిన సీట్లకు 27న ఉదయం తొమ్మిది గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశా ల కళాశాల చిన్న చౌకు కడప కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశా ల కళాశాలల డిసిఓ ఉదయశ్రీ తెలియజేశారు రామాపురం గురుకుల పాఠశాల పాఠశాల కళాశాలలో అర్హత పరీక్షరాసిన ఆసక్తి కలిగిన విద్యార్థులు హాజరు కావలసినదిగా కోరారు.




## పండ్ల తోటల పెంపకానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

రామాపురం జూన్ 25 ప్రభాతవార్త

పండ్ల తోటల పెంపకానికి ఆసక్తిగల రైతులు ఈనెల చివరినాటికీ దరఖాస్తులు చేసుకోవచ్చని మండల మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ ఏపీవో పెంచలయ్య పేర్కొన్నారు మండలంలో బుధవారం గువ్వలచెరువు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులలో పూడికతీతపనులను ఏపీవో పెంచలయ్య నీలకంఠరావుపేట గ్రామంలో కాలువ పూడిక తీత పనులను ఈసీ ఓబులేసు పరిశీలించారు ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ కూలీల సంఖ్య పెంచాలన్నారు రైతులు తమ పొలాల వద్ద ఫారం ఫండ్ తీసుకోవడం వల్ల నీటినిలువకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు 190 ఎకరాల పండు తోటలో గుర్తించామని ఇంకా ఆసక్తిగల రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో నీలకంఠరావుపేట గువ్వలచెరువు టెక్నికల్ అసిస్టెంట్స్ శివయ్య సతీష్ కుమార్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు పెంచల్ రెడ్డి రియాజ్ కూలీలు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడును కలిసిన సర్పంచ్

పోరుమామిళ్ల రూరల్, జూన్ 22ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల మరణిచారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ విశాఖపట్నం వెళ్లి పల్లా శ్రీనివాసులును కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా యనమల సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు తండ్రి పల్లా సింహాచలం గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గాజువాక నియోజవర్గ ప్రజలను తన సొంత బిడ్డలుగా చూసుకునేవాడని ఎంతోమందికి ఇంటి స్థలాలు ఇప్పించి వారిని ఒక ఇంటివారిని చేసి అక్కడున్న ప్రజలను ఆదుకున్నాడని తెలియజేశారు. అటువంటి నాయకుడు మరణించడం చాలా బాధాకరమని స్వయంగా విశాఖపట్నం వెళ్లి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులని కలిసి వచ్చానన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్య దినోత్సవం



సిద్దవటం జూన్ 25 ప్రభాతవార్త

అంతర్జాతీయ మాదకద్రవ్య దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యమని సిద్దవటం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సిద్దవటం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రగ్స్ ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వారిలో అవగాహన కల్పించేందుకు వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్ వల్ల చాలా మంది యువత తమ పచ్చటి జీవితాలను కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో ఉందన్నారు. వ్యాస రచన పోటీలలో ప్రథమ బహుమతి కే. లక్ష్మీ నరసమ్మ, ద్వితీయ బహుమతి జి. లక్ష్మీ ప్రసన్న, తృతీయ బహుమతి మోహన్ మంజు లకు సీఐ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై అమీర్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు రేషన్




సుండుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తహసిల్దార్ ఆఫీస్ నందు డీలర్ల సమావేశం తాసిల్దార్ మహబూబ్ చాంద్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని చౌక దుకాణాల కేంద్రంలోని డీలర్లు అందరూ ఈరోజు అనగా 26న, 65 సంవత్సరములు పైబడిన వయోవృద్ధులకు, వికలాంగులకు, నడవలేని వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపకం చేయాలని తెలియజేశారు. పోయిన నెల ఒకటో తారీకు నుండి వృద్ధులకు వికలాంగులకు డీలర్లు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది అయితే ఈ నెల నుంచి ముందుగానే 26వ తారీకు నుండి 30 తారీఖు వరకు వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ పంపకం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి, డీలర్లు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం విలువలతో కూడినది




కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త :

ప్రపంచ దేశాల్లో భారత ప్రజాస్వామ్యం గొప్పదని కురబలకోట తహాశీల్దార్ ధనంజనేయులు, ఎంపిడిఓ గంగయ్యలు అన్నారు. నేడు భారత రాజ్యాంగ హత్యా దినంగా ప్రకటించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తహాశీల్దార్ కార్యాలయం నుంచి కురబలకోట పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కురబలకోట బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించి నేటికి 50ఏళ్ళు అయ్యిందని మన భారత రాజ్యాంగం ఎంతో విలువలతో కూడినదని తెలిపారు. భారత ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలు, అన్ని మతాల వారు సోదరభావంతో కలసిమెలసి జీవిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు అందరూ సమానంగా పొందుతున్నారని తెలిపారు. దీనిపై ప్రజలకు అవగాహన పెంచుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్లాకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషాద్రిరావు, విఆర్‌ఓలు ఖాదర్‌బాషా, మోహన్, తేజశ్వని, శ్రీనివాసులు, ప్రతిభ, విద్యార్థులు, చౌకదుకాణ డీలర్లు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ రుణాలకు ఎదురుచూపు

నిమ్మనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :

మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ప్రభుత్వం బిసికార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వందల సంఖ్యలో ఆన్‌లైన్‌చే ధరఖాస్తులు చేసుకోగా ప్రభుత్వం మండలానికి 43మందికి రుణాలు అందజేసేందుకు అభ్యర్థులను బ్యాంకు అధికారులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఇంటర్వ్యూలు జరిపారు. ఎంపిడిఓ కార్యాలయం నుండి సబ్సిడీ కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఇంతలో ఏమైందోకాని నిధులు మంజూరుకాకపోవడంతో ఆగిపోయాయి.

## వృద్దులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్




కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త :

నేటినుంచి వృద్దులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయాలని తహాశీల్దార్ ధనంజనేయులు తెలిపారు. బుధవారం తహాశీల్దార్ కార్యాలయంలో ఇంటివద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమంపై చౌకదుకాణ డీలర్లు, సచివాలయ సిబ్బంది,విఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, డీలర్లు సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు, వృద్దులకు ఇంటివద్దనే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా పంపిణీ చేసే భాధ్యత సచివాలయ సిబ్బంది, డీలర్లపై ఉందన్నారు. రేషన్‌కార్డులు విభజన, కొత్తకార్డులు, పేర్లు నమోదు, చిరునామాల మార్పు, తొలగింపు తదితర అంశాలపై పూర్తి అయిన వెంటనే వచ్చేనెలలో నూతన కార్డులు పంపిణీకి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ శేషాద్రిరావు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షులుగా వెంకటేష్, లక్ష్మన్నలు



కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త :

కురబలకోట మండలం చింతమాకులపల్లె, నందిరెడ్డిగారిపల్లె టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వెంకటేష్, లక్ష్మన్నలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల పార్టీ పరిశీలకులు ప్రశాంత్‌రెడ్డిల పర్యవేక్షణలో ఆ రెండు గ్రామాలకు గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. చింతమాకులపల్లె గ్రామ ఉపాధ్యక్షులుగా ఉదయ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా రామిగాని బాలక్రిష్టారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా చలపతి, నరసింహులు, రమేష్‌లు కార్యదర్శులుగా జక్కల వెంకటశంకర్, జక్కల శ్రీనివాసులు, జక్కల వెంకటేష్, కోశాధికారిగా నక్కల విజయకుమార్‌రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. మాజీ ఎంపిపి మేజారి తిమ్మరాయుడు, కోళ్ళ శివారెడ్డి, మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రొద్దుటూరు క్రైం, జూన్ 25, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్లు 65 మంది పని చేస్తున్నారని కార్మికులకు ఇచ్చే వేతనం కూడా చాలా తక్కువ ప్రభుత్వ జీవో ప్రకారం కార్మికులకు రూ.16400 ఉంటే వారికి ఇచ్చే వేతనం రూ.12400 ఇస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి యూనియన్ గౌరవాధ్యక్షులు రాఘవలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు నెల నెలా అందడం లేదని 4 నెలలకు ఒక సారి ఇవ్వడం దారుణమన్నారు. కార్మికుల పిల్లలకు స్కూలు బుక్స్, ఇతర సామగ్రి కొనే పరిస్థితి కూడా లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు పెంచాలన్నారు. జులై 1వ తేదీ లోపు వేతనాలు ఇవ్వకుంటే సమ్మెలోకి పోతామని సూపరింటెండెంట్ రూపానంద్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆసుపత్రి యూనియన్ అధ్యక్షులు రత్తమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు, సహాయ కార్యదర్శి గంగాధర్ కోశాధికారి మహేష్, కమిటీ సభ్యులు నరసింహులు, ప్రసాద్, రాణి, దేవి, మల్లమ్మ, రామేశ్వరం లక్ష్మీ, చెన్నమ్మ, జ్యోతి అక్క, మరియమ్మ, మార్తమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ డిప్లమో విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు క్రైం, జూన్ 25, ప్రభాతవార్త:

ఏపీఎస్‌బీ టెట్ వారు ఏప్రిల్ 2025లో నిర్వహించిన ఫస్ట్ ఇయర్ మరియు సెకెండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ వారికి ఫలితాల విడుదలలో మొదటి సంవత్సరం సివిల్ నందు వర్షిత 86.9, మహబూబ్ 69.5, ఈఈఈ పందే పవకచ 86.40, మాబూ షరీఫ్ 81.3, శివగోవర్ధన్‌రెడ్డి 79.30, మెకానికల్‌లో మునాఫ్ 74.3, ఈసీఈ నందు గులాబ్ జాన్ 94.73యశ్విని 93.27, నాగశ్వేత 89.82, సీఎంఈ నందు తనూజ 84, భవ్య 81, నిర్మల 79, సెకెండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్‌లో ఈఈఈలో మణికంఠ 83.10, ప్రశాంత్ కుమార్ 82, గన్న 80, ఈసీఈ నందు నందిని 94.50, వెంకటేశు 92.50, మహబూబ్ చాంద్ 91, సీఎంఈ నందు మానస 83, మోహన్ కృష్ణ 80, నబీనా చందు 77 శాతం మార్కులు సాధించి కళాశాల మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

## పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన

పీలేరు జూన్ 25 ప్రభాతవార్త:




పీఎం సూర్య పథకం పై పీలేరు డివిజన్ లో 10, 000 మందికి అవగాహన కల్పిస్తున్నట్లు సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. పీలేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎన్ఆర్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించారు. ఈ పథకము ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీ వినియోగదారులకు ఎలాంటి లబ్ధి చేకూరుతుంది అనే విషయంపై విద్యార్థులకు వివరించడం జరిగింది. రెండవ సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి విద్యార్థి సుమారు 60 మంది లబ్దిదారుల ఇంటికి వెళ్లి కరపత్రాన్ని అందజేసి ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ద్వారా ఈ పథకాన్ని విస్తృత స్థాయిలో ప్రచారాన్ని కల్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లు ఖాదర్ ఇలాహీ, రామ్మూర్తి, డివిఎంసి సభ్యులు బోధి షావలి, విద్యుత్ శాఖ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి చిన్న పిల్లల డాక్టర్..

సుండుపల్లె, జూన్ 25,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పీ హెచ్ సి లో చిన్నపిల్లల వైద్య నిపుణులుగా దిలీప్ గుప్తా నియమితులయ్యారు. ఈయన మే నెలలో 5500 డాక్టర్లు దరఖాస్తు చేసుకొని రాష్ట్రస్థాయి డాక్టర్ సెలక్షన్లో 10 వ ర్యాంకు సాధించి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులుగా నియమితులయ్యారు. మండలంలోని చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించి పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే తమ దేయమని ఆయన తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

మదనపల్లె క్రైమ్, జూన్ 25 ప్రభాతవార్త.



మదనపల్లి పట్టణం, చిత్తూరు బస్టాండు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం బుధవారం సాయంత్రం వెలుగు చూసింది. ఒకటవ పట్టణ ఎస్సై శివకుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 45 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి స్థానిక చిత్తూరు బస్టాండ్, టౌన్ హాల్ సమీపంలోని బ్రాందీ షాపు కు సమీపంలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించారని చెప్పారు. వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించామన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం.



చిట్వేలి, జూన్ 25, ప్రభాతవార్త:

చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న 18 మంది ఉపాధ్యాయులకు బాధ్య ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దుర్గరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిస్వార్థమైనదన్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ నేను చదువుకున్న చోటే గణిత బోధకునిగా హెచ్ఎం గా బాధ్యతలు నిర్వహించి సేవ చేసే భాగ్యం రావడం నా అదృష్టం అన్నారు. అన్ని కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించి పిల్లల ఉన్నతికి తోడ్పడ్డానని తెలిపారు. సన్మాన గ్రహీతల్లో ఏబీఎన్ ప్రసాద్ ,చంద్రయ్య యుగంధర్, బాదుషా, ప్రసన్న లక్ష్మి, గాయత్రి, మంజు భార్గవి, వెంకటసుబ్బయ్య, బాలాజీ నాయక్,రామాంజనేయులు, ఆదిలక్ష్మి,వెంకట సుహాసిని, షబ్బీర్ అహ్మద్ మొదలగువారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దొడ్లవాగు శ్రీనివాసులు, తిరుమల విశ్వనాథం, భాస్కర్ రెడ్డి , పురుషోత్తం చంద్ర,నవీన్ కుమార్, కళావతి, శ్రీదేవి, లీలావతి దేవి, శివ నారాయణ, మహమ్మద్ రఫీ, వెంకటరమణ,చినబాబు మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్య సామాగ్రి పంపిణీ



సంబేపల్లి జూన్ 25 ప్రభాతవార్త:

మండలం శెట్టిపల్లి గ్రామం పాలెం గడ్డ పాపన్న గారి పల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దాత ప్రకాష్ పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగాదాత ప్రకాష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పేదవారికి తమ సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామన్నారు. ప్రధానోపాధ్యాయులు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లమల్ల రామాంజులు, నాగిరెడ్డి, అన్నయ్య, శ్రీకాంత్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, సెక్రెటరీ శశి శేఖర్, సభ్యులు నరసింహ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పొందిన ఉపాధ్యాయులకు సత్కారం



సంబేపల్లి జూన్ 25 ప్రభాతవార్త:

విద్యార్థుల భవిష్యత్ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ అన్నారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజంలో వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని అందుకు అనుగుణంగా బోధన చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుధారాణి, రామలింగారెడ్డి లను దుశ్శాలువులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెంచలమ్మ, అమర్నాథరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలన

ప్రొద్దుటూరు జూన్ 25 ప్రభాతవార్త

మండలంలోని దొరసాని పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను దొరసానిపల్లె టిడిపి నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని లక్షల రూపాయలతో చేపట్టిన మినీ తిమ్మయ్య కాలనీ ఫీడర్ కెనాల్ పథకం పనులు ఏ మేరకు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువ పడే అవకాశాలు ఉన్నాయని నీటి నిలువ వల్ల కాలువల ద్వారా దొరసానిపల్లె పంట పొలాల కు ప్రజలకు సమృద్ధిగా నీరు దొరికే అవకాశం ఉందన్నారు . దొరసానిపల్లె రైతులకు బోర్లలో పుష్కలంగా నీరు సమకూరుతుందన్నారు. దొరసానిపల్లె ప్రాంతంలో మొక్కల ప్లాంటేషన్ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దొరసానిపల్లె నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన విద్యావంతుల వేదిక సభ్యులు



రాయచోటి, జూన్, 25 ప్రభాతవార్త

రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం డి. రమణయ్య, లాయర్ ఈశ్వర్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, మారుతి శంకర్, లాయర్ నాగమణి, చంద్రశేఖర్, భరత్ కుమార్, రామకృష్ణ, విలేఖరి, బీజేపీ నాయకులు శివప్రసాద్, జీవానందం, ఎర్రగట్టు నాగేశ్వర, వీరాంజనేయులు, రవిశంకర్, బీసీ ఆకుల పోరాట సమితి కార్యదర్శి పి. శ్రీనివాసులు, రాంప్రసాద్, ఎల్‌ఐసి చిన్నప్ప, శ్రీరాములు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేదిక ప్రతినిధులు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించారు.

# ఒక్కరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్



కడప, జూన్, 25 ప్రభాతవార్త

ఎస్‌కేఆర్‌అండ్‌ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈరోజు ఐటిఏసి తరపున ఒక్కరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించింది దాని అంశం పోస్టింగ్ అడాప్టబిలిటీ ఇన్ ద ట్వంటీ ఫస్ట్ సెంచరీ టీచింగ్ ప్రొఫెషన్ ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా మాట్లాడుతూ ఆధునిక బోధనా పద్ధతులు అలవాటు చేసుకోవడం అలవర్చుకోవటం ఈ తరం అధ్యాపకులకు చాలా అనివార్యం అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకి జి ఎల్ ఎన్ ప్రసాద్ లెక్చరర్ ఇన్ జువాలజీ గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. అడాప్టబిలిటీ ఎంత అవసరం అన్నది ఎంతో సవివరంగా అందరికీ అర్థమయ్యే విధంగా కేస్ స్టడీస్ ఆధారంగా వివరించారు ఈ సందర్భంగా కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ సివి కృష్ణవేణి మాట్లాడుతూ కంప్యూటర్ యుగం నుంచి ఆర్టిఫిషియల్ యుగంలోకి వచ్చాము ఐటిటి సైబర్ సెక్యూరిటీ సరికొత్త బోధనా విధానాలు ఉపయోగించి విద్యార్థులకు బోధించాలి. ఈ ట్రైనింగ్‌కి పోతన సిబ్బంది అందరూ హాజరయ్యారు. ట్రైనింగ్ అనంతరం రిసోర్స్ పర్సన్ని కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.

# భూ సమస్యల పరిష్కరించేది ఎప్పుడు

కాశినాయన, జూన్ 25 ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు యంబడి పోలయ్య డిమాండ్ చేశారు. కాశినాయన మండలంలో దాదాపు వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు నకిలీ పత్రాలతో ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదులు పోరాటాలు చేసిన జిల్లా అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అక్కెంగుండ్ల గుండ్ల గ్రామ పొలంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి సుమారు 230 ఎకరాలు,బసనపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అధికారుల్లో ఎటువంటి చలనం లేదన్నారు. పేదవాడికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వడానికి కష్టంగా ఉంటే.. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఏ విధంగా రికార్డులలో ఎక్కించారని ప్రశ్నించారు. అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె, ఇటుకులపాడు గ్రామ పొలాలను సమగ్ర విచారణ చేసేందుకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశామన్నారు తప్ప ఇంత వరకు దాని ఊసే లేదన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూముల కోసం పోరాడితే తమపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాడమే తమ లక్ష్యం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వాటిని స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటున్న పేద బడుగు బలహీన వర్గాలకు భూ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీలను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

# బొల్లి మచ్చలు అంటు వ్యాధి కాదు



కడప, జూన్ 25 ప్రభాతవార్త

బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఒకరికి సంక్రమించే అంటూ వ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. ప్రపంచ విటిలిగో డే (బొల్లి మచ్చ దినోత్సవం) సందర్భంగా బుధవారం కడప జిజిహెచ్ లోని చర్మ వ్యాధుల (డెర్మటాలజీ) విభాగంలో సంబంధిత హెచ్‌ఓడి డా. పెంచలయ్య ఆధ్వర్యంలో బొల్లి మచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లి మచ్చలు అనేవి ఒకరి నుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లి మచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌరర్ధంపై ఎలాంటి ప్రభావం ఉంటోబోదన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కావట్టి తెల్ల మచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా సమాజంలో అందరితో సమానంగా ఆధరించాలన్నారు. వారిని అందరితో కలివిడిగా ఉండేలా మానసిక ధైర్యాన్నిచ్చి చికిత్స చేయించేందుకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో డెర్మటాలజీ విభాగం వైద్యలు డా. సుభాషిణి, డా. నరోత్తమరెడ్డి, డా. విజయ కుమారి, డా.షాలిని, పిజి వైద్యులు, మిగతా వైదులు తదితరులు పాల్గొని ప్రజాల్లో అవగాహన పెంపొందించారు.

# ప్రకృతి వ్యవసాయ పంటల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

సుండుపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు వాడటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు నని ప్రభుత్వవైద్యధికారి డాక్టర్ దిలీప్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లు డుతూ ప్రతి ఒక్కరు ఎటువంటి రసాయనిక పురుగు మందులు వాడకుండా, ప్రకృతి వ్యవసాయపద్ధతి లో పండిన కూరగాయలు, ఆకు కూరాలు వాడటంవలన ఆరోగ్యంగా ఉంటామని, మండలంలోని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించాలని, అందులో పండిన కూరగాయలు, ఆకు కూరలు వాడాలని వివరించారు. ప్రతి బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయసిబ్బంది తెలిపారు. ఇందులో మోడల్ మేకర్ లు రామాంజనేయులు, వీర నాగయ్య, యూనిట్ ఇంచార్గులు. యం. రాంమోహన్, పి. ఆంజనేయులు, ఎస్. వెంకటయ్య, సిడియఫ్ రమేష్, ఐసిఆర్‌పిలు కొండమ్మ, సుమలత, లక్ష్మి, మజ్దూరూన్, నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు



# నిత్యావసర సరుకులు పంపిణీ

పులివెందుల,జూన్25, ప్రభాత వార్త:

పట్టణంలో అమ్మవారిశాల ఆలయం నందు అమృత కలశం పేరిట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, ఆర్యవైస్యులు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి అమావాస్య రోజు దాతల సహాయ సహకారంతో ఐదు కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతోంది. ఈకార్యక్రమంలో పులివెందల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు ,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, జోన్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పబ్బతి దక్షిణామూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్, సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా, కోశాధికారి మెంటా హరికిషన్, మరియు వాసవి క్లబ్ సభ్యులు తంజులు రామయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె క్రైమ్, జూన్ 25 ప్రభాతవార్త.




అనధికార వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, వడ్డీ వ్యాపారుల వల్ల ఇబ్బందులకు గురవుతున్న మహిళలకు రక్షణ కల్పించాలని అఖిల భారత మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. మదనపల్లెలో బాధితురాలు వడ్డీ వ్యాపారస్థుడైన మాజీ సైనికుడు వేధింపులకు తట్టుకోలేక మంగళవారం మీడియా ముందుకు రావడంతో ఆమెకు మద్దత్తుగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి స్పందించారు. బుధవారం మదనపల్లెకు చేరుకున్న రమాదేవి బాధితురాలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమెకు జరిగిన అన్యాయం పై ఆరా తీశారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్‌లో బాధితురాలతో పాటు ఐద్వా రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆర్థిక అవసరత ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్న కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు వారికి అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ, వారి వద్ద నుంచి అసలు కన్నా వడ్డీలను 10 రెట్లు ఎక్కువగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు రక్షణగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో బాధితురాలు గౌరి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు, జిల్లా ఇన్చార్జ్ సాయిలక్ష్మి, అన్నమయ్య జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, చిత్తూరు జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, మదనపల్లె పట్టణ కమిటీ సభ్యులు రెడ్డి ప్రసన్న, షాహినా పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల భూ సమస్య పరిష్కారం

గాలివీడు, జూన్ 25(ప్రభాతవార్త):

మండలంలోని చీమ లచెరువుపల్లి పంచాయ తీ ఎర్రదొడ్డిపల్లెలో 30 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూసమస్యను పరిష్కరించినట్లు తహసీల్దార్ భాగ్యలత, వీఆర్ఓ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సుబ్బారెడ్డికి, వెంకటరమణకు మధ్య బ ాా వి ాా ద ం



కొనసాగుతూ ఉండే దని తెలిపారు. భూవివాదం గురించి ఇరుపక్షాలు తమకు గ్రీవెన్స్‌లో అర్జీ పెట్టు కున్నారని బుధవారం సర్వేయర్, వీఆర్ఓలు అక్కడికి వెళ్లి కొలతలు తీసుకొని వారిద్దరి మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భూవివాదాన్ని పరిష్కరించడం వల్ల గ్రామ ప్రజలు కూడా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ



లక్కిరెడ్డిపల్లె; జూన్ 25 ప్రభాత వార్త

ఈనెల 26 నుండి 31 వరకు మండలంలోని అన్ని చౌక దుకాణము పరిధిలోని రేషన్ డీలర్లు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి వారికి ఇంటి వద్దకే వెళ్లి వేలు ముద్రలు వేయించుకొని రేషన్ పంపిణీ చేయాలని లక్కిరెడ్డి పల్లె తహసిల్దార్ ఎన్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన వేలిముద్రలు పడని వారి జాబితా ఆధారంగా ప్రతి ఒక్కరు కూడా బియ్యం, చక్కెర వంటి నిత్యవసర సరుకులను వారి ఇంటి వద్దకే వెళ్లి తప్పకుండా పంపిణీ చేపట్టాలని సూచించారు. ఇంకను గోదాము నుండి బియ్యం తీసుకెళ్లని వారు త్వరితగతిన రేషన్ షాపుకు తీసుకెళ్లాలని సూచించారు. ఒకటవ తారీఖు నుండి సాధారణంగా మిగతా వారికి 15వ తేదీ వరకు పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం తాహసిల్దార్ క్రాంతి కుమార్, ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ వెంకట్ రెడ్డి లను దుశాల వాళ్ళతో రేషన్ డీలర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న , ఆర్ఐ రాజేష్, రేషన్ డీలర్లు, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ మహాసభ ను జయప్రదం చేయండి

మదనపల్లి క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త.

మదనపల్లెలో ఈనెల 29న జరిగే బిసి మహాసభ ను జయప్రదం చేయాలని బీసీ జన సభ వ్యవస్థాపకుడు బోడే రాజశేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో బీసీ హక్కుల కోసం కూటమి ప్రభుత్వం బీసీలకు ఏం చేసింది, ఇంకా ప్రభుత్వం నుంచి విజయం సాధించాలి అనే విషయాలపై చర్చించదానికి మేధావులు, బీసీ కార్యవర్గనాయకులు, ఇతర జిల్లాల నాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు. 29వ తేదీ ఉదయం నిరుగట్టువారి పల్లి లోని టమాటా మార్కెట్ జ్యోతిరావు పూలే విగ్రహంకు పూజలు నిర్వహించి, అనంతరం అక్కడ నుంచి శ్రీ కృష్ణ కళ్యాణ మండపంవరకు ర్యాలీ ఉంటుందన్నారు. తరువాత శ్రీకృష్ణ కళ్యాణంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల బీసీ బంధుమిత్రులు ప్రతి ఒక్కరూ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి కరీ ముల్లా భాష, ఉమ్మడి జిల్లాఉపాధ్యక్షులు రామాంజులు, గౌరవ సలహాదారులు సుబ్బరాజు, మదనపల్లి టౌన్ అధ్యక్షులు రామకృష్ణ,, జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు




# గర్భిణీలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



లక్కిరెడ్డిపల్లి జూన్ 25 ప్రభాతవార్త

గర్భిణీలకు అభా ఐడి వచ్చేటట్లు రిజిస్ట్రేషన్ చేయాలని మండల మెడికల్ ఆఫీసర్ రిజ్వాన్ బేగ్ పేర్కొన్నారు బుధవారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ వరకు ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించారు మాట్లాడుతూ పల్లెల్లో గర్భిణీలను గుర్తించి ముందుగా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు వారికి నెలసరి తకు మందులను అందజేయాలన్నారు అలాగే షుగర్ బీపీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయించి మందులు అందజేయాలన్నారు అలాగే ముక్తభారత్ కింద వంద రోజులు ప్రోగ్రాములు క్షయ వ్యాధులను గుర్తించి వారికి చికిత్స నిర్వహించి మందులు అందేటట్టు చూడాలన్నారు ఈ వర్షాకాలంలో జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పీడదలను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర సూపర్వైజర్ సరస్వతి సిహెచ్వోలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఏపిఎస్ ఆర్టీసి నూతన కార్యవర్గం ఎన్నిక



మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :

ఏపిఎస్ ఆర్టీసి ఈయు రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.వి.కుమార్‌ను ఎన్నుకొన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నాగూర్‌వల్లి(సోయా ప్‌శీన) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆనందబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.కుమార్, వన్‌డిపో సెక్రటరీ ఈశ్వరప్ప, క్రిష్ణమూర్తి, జికె.మూర్తి, సూర్యనారాయణ, ప్రకాష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నాగూర్‌వల్లి మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఎన్.వి.కుమార్ అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. అనంతరం ఎన్.వి.కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటమే స్ఫూర్తి

## సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :



ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటమే స్ఫూర్తితో నేటి అప్రకటిత ఎమర్జెన్సీని ఎదురించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జూన్ 25నాటికి దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పట్టిందన్నారు. అర్థరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు 1.13లక్షల మందిని అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు. ఆనాడు కార్మిక ఉద్యమాలు, కమ్యూనిస్టులు నికరంగా నిలబడి ఎమర్జెన్సీని ఎదురించి పోరాడిన తీరుతో ఎమర్జెన్సీని ఎత్తివేయక తప్పలేదన్నారు. ఎమర్జెన్సీ రాజ్యాంగంపై మాయని మచ్చ అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని పరిరక్షంచడంలో ప్రధాని నరేంద్ర మోడీ విఫలం చెందారన్నారు. జాతీయ ఉద్యమాల్లో ఏ రకమైన పాత్రలేని ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బ్రిటీష్‌కాలంలో పోరాడి సాధించుకొన్న సంఘం పెట్టుకోవడం, యజమానులతో బేరసారాలు ఆడడం, ఆఖరికి సమ్మె సిద్దం కావడం అనే కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌ల పేరుతో కేంద్ర ప్రభుత్వం బ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మతోన్మాద బిజెపి దుష్టపాలనను తిప్పికొట్టడమే 50ఏళ్ళ ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాడం మనకిచ్చే స్ఫూర్తి అన్నారు.

# 22వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె

## వంటావార్పుతో కార్మికులు నిరసనలు



వంటావార్పుతో నిరసన తెలుపుతున్న కార్మికులు

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బుధవారం 22వ రోజు సమ్మెను యదావిధిగా కొనసాగించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద వంటావార్పుతో ఇంజనీరింగ్ కార్మికులు వినూత్న నిరసన చేపట్టారు. అక్కడే బైఠాయించి భోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ కార్మిక జేఏసి నాయకులు ఎంఎస్.కన్నయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో, వీధిలైట్లు, తాగునీటి సరఫరాను బంద్ చేసి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిల్లోనూ శాంతియుత సమ్మె నిరసన చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరి స్తొందన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసి నాయకులు ఎస్‌కె. రెడ్డప్ప, నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, సజాద్‌కుమార్, బాలక్రిష్ణ, కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీవీరాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం జూన్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బజారు వీధిలో కొలువై ఉన్న అతిపురాతన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య పర్వదినం బుధవారం రోజున ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి అర్చనలు, పంచామృతాభిషేకాలు, తమలపాకుల హారం పలు రకాల పుష్పాలతో అలంకరణలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించి. స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ట్రిబుల్ ఐటికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

రామసముద్రం జూన్ 25 ప్రభాతవార్త



మండలంలోని చెంబకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉప్పలపాటి కీర్తన, రెడ్డిపల్లె భువనేశ్వరిలు ట్రిబుల్ ఐటి సెలెక్ట్ అయినట్లు హెచ్ఎం రమేష్ బాబు తెలిపారు. హెచ్ ఎం మాట్లాడుతూ ట్రిబుల్ ఐటికి ఎంపికైన కీర్తన, భువనేశ్వరి ఈ నెల 9 న జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతులు మీదుగా షై నింగ్ అవార్డు తీసుకున్నారని అన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో మొదటి స్థానం, రెండవ స్థానం వచ్చారని ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# స్థలాన్ని కేటాయించండి: జయరాజ్

రామసముద్రం జూన్ 25 ప్రభాతవార్త



అంబేద్కర్ కమ్యూనిటీ భవానికి స్థలాన్ని కేటాయించాలని సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజ్ కోరారు. ఈ మేరకు తహశీల్దార్ మహమ్మద్ అజారుద్దీనికి వినతి పత్రాన్ని అందించారు. తాహిసీల్దార్ స్పందించి త్వరలోనే కమ్యూనిటీ భవనానికి స్థలాన్ని కేటాయిస్తానన్నారు. జయరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటీ భవనానికి తహశీల్దార్ హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జయరాజ్, మాజీ జడ్పీటీసీ శివశంకర, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, నాగరాజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ పాలనలో టిడిపి శ్రేణులకు అన్యాయం జరుగుతుంది



పెద్దమండెం జూన్ 25 ప్రభాతవార్త

మండలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జై చంద్రారెడ్డి ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం శ్రేణులకు సంవత్సర కాలం నుండి అన్యాయమే జరుగుతుందని మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని అబ్జర్వర్ ఫిరోజ్ ఖాన్ ఎదుట వాపోయారు గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన వైసీపీ శ్రేణులు ఇన్చార్జ్ జై చంద్రారెడ్డి చందన చేరి మళ్లీ టీడీపీలో చక్రం తిప్పుతున్నారన్నారు. ఇన్చార్జ్ కనీసం సీనియర్ నాయకులను గుర్తించడంలో విఫలమయ్యారు ఇంచార్జ్ సామాజిక వర్గానికి పెద్దపీట వేయడం మిత్రులందరికీ కూడా రానీయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ టిడిపి నాయకులకు తీవ్ర అన్యాయం చేశారని చేస్తున్నారని వివరించారు మండలంలో రెండు వర్గాలు ఉన్నప్పటికీ ఒకే వర్గం హాజరు కావడం జరిగింది రెండో వర్గం వెలుగులలో ఉన్నట్లు సమాచారంతో అక్కడికి బయలుదేరిన అబ్జర్వర్ కు మినిస్టర్ నుండి ఇంచార్జ్ దాసరపల్లి వర్గానికి పట్టం కట్టాలని సమాచారం అందినట్లు తెలిసి ఈ విషయాన్ని మంగళగిరి అధిష్టానానికి చేరవేయడం జరిగిందని తెలిసింది దీంతో అబ్జర్వర్ను మారుస్తూ దేవరెంటి శ్రీనివాసులను అబ్జర్వర్ పెట్టినట్లు సమాచారం. 27న తిరిగి మండలంలో అబ్జర్వర్ శ్రీనివాసులు అధ్యక్షతన మండల కమిటీ ఎంపికలు నిర్వహణ జరుగుతుందని సీనియర్ టిడిపి నాయకులు తెలిపారు అయితే మండలంలో నియోజకవర్గంలో వైసిపి హవానే కొనసాగుతుంది దీని పరిష్కారం వచ్చే అబ్జర్వర్ ఏమి నిర్ణయం తీసుకుంటారో ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సి ఉంది.

# రోడ్డుప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

రామసముద్రం జూన్ 25 ప్రభాతవార్త

మండలం బలిజపల్లె క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని శనివారం అర్థం రాత్రి దిగువపల్లె లక్ష్మీ నరసమ్మ (65) మృతి చెందిన విషయం తెలిసిందే. లక్ష్మీ నరసమ్మ మృతిచెందగా, కృష్ణమ్మ శ్రీనివాసులకు తీవ్ర గాయాలు కాగా వారిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీనివాసులు పరిస్థితి విషమించడంతో వేలూరు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం శ్రీనివాసులు మృతి చెందాడు.

# వికలాంగులకు వయోవృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

పెనగలూరు జూన్ 26 ప్రభాతవార్త



మండల తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో తహసిల్దార్ అమరేశ్వరి మాట్లాడుతూ జూన్ 25 నుండి 30 వరకు వికలాంగులకు మరియు వయోవృద్ధులకు ఇంటి వద్దనే వారికి రేషన్ మరియు నిత్యావసర సరుకులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్య క్రీడల్లో ప్రోత్సాహం ఉంటే

# ప్రతిభను వెలికి తీయ వచ్చు



పెద్దమండెం జూన్ 25 ప్రభాతవార్త

చదువుల్లో విద్య క్రీడలను పిల్లలకు ప్రోత్సహిస్తే వారి నుండి ప్రతిభను వెలికి తీయవచ్చు అని గుర్రం మాండ్లపల్లి ప్రధాన ఉపాధ్యాయులు గోపి అన్నారు బుధవారం బుర్రవాండ్లపల్లె పాఠశాలను అప్గ్రేడ్ చేస్తూ హైస్కూల్ గా ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామస్తుల కృషితో పాఠశాలను అప్గ్రేట్ చేయడము శుభ ప్రణామములు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు గ్రామంలో 10వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని వారికి కావలసిన అన్ని సౌకర్యాలను గ్రామస్తులు ముందు వచ్చే చేస్తామన్నారు విద్యార్థులకు క్రీడల్లో రాణించడానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి క్రీడాకిట్లను అందించినట్లు తెలిపారు ఈ కిట్ల ద్వారా విద్యార్థులు చదువులతోపాటు ఆటల్లోనూ రాణించి శారీరక ఉల్లాసాన్ని దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు అనంతరం పాఠశాల కమిటీ అధ్యక్షుడు ఓబయ్య మాట్లాడుతూ పాఠశాలకు అన్ని వసతులు కల్పించడం మా గ్రామ బాధ్యతని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్ణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ

పీలేరు జూన్ 25 ప్రభాతవార్త :



ప్రభుత్వ చౌక దుకాణాల్లో ప్రజలకు పంపిణీ చేయాల్సిన నిత్యవసర సరుకులను 26వ తేదీ నుంచి పంపిణీ చేయాలని పీలేరు మండల తహసిల్దార్ శివకుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చౌక దుకాణ డీలర్లతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం మేరకు మండల వ్యాప్తంగా 56 చౌక దుకాణాల్లో 26వ తేదీ నుంచి 30 తేదీ వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు . 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందజేస్తామని తహసిల్దార్ తెలిపారు. ఈ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించవమని తహసిల్దార్ హెచ్చరించారు. పీలేరు మండలము నందు 65 సంవత్సరములు పూర్తి అయిన వయోవృద్ధులు, మరియు వికలాంగులకు ప్రభుత్వము వారు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు చౌక దుకాణ డీలర్లు ద్వారా జూలై నెల సరుకులు 26 నుండి 30 లోపు పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. కావున సదరు విషయమై సంబంధిత సచివాలయ సిబ్బంది, రేషను డీలర్లతో సమావేశము నిర్వహించి తగు సూచనలు జారీ చేయడమైనది. సదరు సమావేశంలో తహసీల్దారు శివ కుమార్, విజయ్ కుమార్, చౌక దుకాణ డీలర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామంలో మంత్రి ప్రజాదర్బార్



**చిన్నమండెం, జూన్,25 ప్రబాతవార్త ;**
మండలంలోని బోడిరెడ్డిగారి పల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. గ్రామస్తుల అభ్యర్థనలు, సమస్యలు స్వయంగా విన్న మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని కమ్మపల్లె నుంచి చిన్నర్సుపల్లె వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నమండెం మండలం, గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు, దివ్యాంగులకు నేటి నుంచి రేషన్



**గాలివీడు, జూన్ 25(ప్రభాతవార్త):**
ప్రభుత్వం ఆదేశాల మేరకు 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు నేటి నుంచి రేసన్ పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ భాగ్యలత తెలిపారు. రేషన్ పంపిణీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం డీలర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నెల 26వ తేదీ నుండి 30వ తేదీల వరకు ఐదు రోజుల పాటు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దే డీలర్లు రేషన్ పంపిణీ చేస్తారన్నారు. అందులో భాగంగానే జూన్ 26వ తేదీ గురువారం కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భవానీశంకర్, వీఆర్ఓలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి; జూన్ 25, ప్రభాత వార్త**
యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ కుమార్ పేర్కొన్నారు నష ముక్త్ భారత్ అభియాన్ కులో భాగంగా నేడు అంతర్జాతీయ మార్గద్రవ్యాల దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 9 10 ఇంటర్మీడియట్ విద్యార్థులకు మత్తు పానీయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతి దేశానికి శక్తి కేంద్రం లాంటివాడని యువ శక్తి సమాజ అభివృద్ధికి దేశ పురోగతికి ఎంతో అవసరమని అలాంటి యువత మొత్తం మందులు ప్రభావం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు యువత చిన్న వయసులోనే పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ మత్తు పదార్థాలు దూరంగా ఉండాలన్నారు యువతలో మార్పు రావాలని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు చాలామంది యువత చిన్న వయసులోనే బీడీ సిగరెట్ డ్రగ్స్ పదార్థాలు వాడడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులు బాధపడుతున్నారని డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు అనంతరం మాదక ద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఎక్సైజ్ సిబ్బంది గీత విజయ్ కుమార్ ఉమా మహేష్ కుమార్ రవి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివశంకర్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల వద్ద మొక్కలు పెంచండి



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :**
మదనపల్లె ప్రాజెక్టు పరిధిలో ఉండే అంగన్‌వాడీ కేంద్రాల వద్ద మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని సిడిపిఓ నాగవేణి తెలిపారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలకు 100జామ మొక్కలు, నూరు సపోట మొక్కలు, 100 అరిటి మొక్కలను బెంగుళూరుకు చెందిన జ్యోతి గంగాధర్ సాఫ్ట్‌వేర్ ఉచితంగా మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ దాత అందజేసిన మొక్కలను సొంత ప్రభుత్వ భవనాలు ఉన్నా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రీయ గ్రామీణ సాక్షరతా మిషన్ వారి సహకారంతో హ్యాండ్‌లూమ్ వీవర్స్ అసోసియేషన్ సభ్యులు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల కోసం 800స్కూల్ బ్యాగ్స్‌ను ఇవ్వడం జరిగింది. మొక్కల పంపిణీ కార్యక్రమంలో పోలీస్‌శాఖకు చెందిన రామ్మూర్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింత చెట్టు విరిగి షెడ్డు మీద పడిన పట్టించుకోని అధికారులు

**పీలేరు జూన్ 25 ప్రభాతవార్త:**



కడప రోడ్డు, హైవే ఓవర్ బ్రిడ్జి సమీపంలో, నవీన్ కుమార్ అనే అతను రోడ్డు ప్రక్క టూవీలర్ మెకానిక్ షెడ్ నడుపుకుంటూ వినాయక విగ్రహాలను తయారు చేసి అమ్ముకుంటూ జీవిస్తున్నాడు, ఇతని టూ వీలర్ మెకానిక్ రేకుల షెడ్డుపై మరియు విద్యుత్ లైన్ పై మూడు రోజుల క్రితం గాలికి రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టు పడిపోగా ఇంతవరకు హైవే రోడ్డు వారు కానీ, రెవెన్యూ వారు కానీ, విద్యుత్ శాఖ వారు కానీ పట్టించుకోలేదని, తన వర్క్ చేయడానికి అభ్యంతరముగా ఉన్నదని, పని ఆగిపోయిందని జీవనం కోల్పోతున్నానని ఆందోళన చెందుతున్నాడు. డ్యామేజ్ సుమారు పదివేల నుండి 15000 వరకు ఉంటుంది. కాకపోతే అతని వర్క్ చేసుకోవడానికి మూడు రోజులుగా ఇబ్బంది పడుతున్నాడు.

## సమాజ శ్రేయస్సుకోసమే లోకకళ్యాణం



పూజలు నిర్వహిస్తున్నా స్వామిజీ

**మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :**
సమాజ శ్రేయస్సు కోసం, లోక కళ్యాణం కోసం అందరూ సుభిక్షంగా ఉండడం కోసం మాతమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందని శ్రీశ్రీశ్రీ మాతంగా పీఠాధిపతులు నందగిరి స్వామిజి తెలిపారు. బుధవారం పట్టణంలో మాతంగ పీఠం ధర్మాదికారి డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల్లో స్వామిజీ పాల్గొన్నారు. తొలుత గాంధీపురం వద్ద ఉన్న ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి జడ్పిహైస్కూల్ సంతవద్ద ఉన్న మాతమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భకుతలనుద్దేశించి పలు ఉపన్యాసాలుచేశారు. అమ్మవారి ఆలయం చాలా పురాతనమైందని మహిమలు కలిగినది అని చెప్పారు. అనంతరం సొసైటి కాలనీలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే లక్కిరెడ్డిపల్లె దేవులచెరువు వద్ద ఉన్న మాతంగ పీఠం ప్రాంగణంలో రాజమాతేంగేశ్వరి మహా ఆలయ నిర్మాణం, గోషాల వేదపాఠశాల పీఠం పనులు చేపడుతామన్నారు.

## విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

### అల్లర్లు, గొడవల జోలికి వెళ్లకండి..



**రామసముద్రం, జులై 25 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు బుధవారం మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రామసముద్రం మండలం, శ్రీరాములపల్లె, ఎర్రబోయిన పల్లెలో మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర సూచనలతో మదనపల్లి రూరల్ సీఐ ఏ.సత్యనారాయణ పర్యవేక్షణలో, రామసముద్రం యస్ఐ రమేష్ బాబు, నిమ్మనపల్లి యస్ఐ తిప్పేస్వామి, ముదివేడు యస్ఐ దిలీప్ కుమార్, మదనపల్లి 1 వ పట్టణ యస్ఐలు శివకుమార్, చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, హోంగార్డులతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడంజరిగింది, అక్రమ మద్యం, గంజాయి, ఇతర మత్తు పధార్థాల విక్రయాలు మరియు వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగింది. సరైన పత్రాలు లేని 4 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలియజేశారు. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100/112 నెంబర్లకు గానీ, లేదా మీ స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. గొడవలు అల్లర్ల జోలికి వెళ్లొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని, పోలీసు అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సత్కారం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహోపాధ్యాయులు

**పీలేరు జూన్ 25 ప్రభాతవార్త:**
స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సహ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి సత్కరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పీలేరు మండలం, జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజికల్ సైన్స్ టీచర్ వి. రేణుక, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బి. వెంకటరమణ స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించి బదిలీపై పీలేరు మండలంలోని వేర్వేరు పాఠశాలకు వెళ్లారు. బుధవారం వీరిని మండలంలోని జంగంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధరం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధరం మాట్లాడు తూ ఉపాధ్యాయులు ఇరువురు కూడా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, 10 వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, రామమూర్తి, రమణయ్య, ఆనంద రాజు, అశోక్, ఫారూక్, లక్ష్మిదేవి, సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీకి ఏడు మంది ఆణిముత్యాలు

**తంబళ్లపల్లె జూన్ 25 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం నుండి ట్రిపుల్ ఐటి కి ఏడు మంది ఆణిముత్యాలు ఎంపికైనట్లు ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ లు విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్ నుండి ఎస్. వాహిద్ (ఇడుపులపాయ)జి.నవీన్ కుమార్ రెడ్డి(నూజివీడు), ఎస్ పల్లవి(ఒంగోలు), తమ్ముళ్ల పల్లె జడ్పీ హైస్కూల్ నుండి బి లావణ్య (ఒంగోలు) పి హిమబిందు(ఇడుపులపాయ), గోపి దిన్నె హై స్కూల్ నుండి జోష్ణవి(ఇడుపులపాయ )బిసి గురుకులం నుండి యశ్వంత్(ఒంగోలు) ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పై మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ జయప్రద, తంబళ్లపల్లె హై స్కూల్ చైర్మన్ శివకుమార్, గోపి దిన్నె హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేసి ఇందుకు సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, తంబళ్లపల్లె, గోపి దిన్ని హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామ సేవకుల ధర్నా



**సిద్ధవటం జూన్ 25 ప్రభాతవార్త**
కడప జిల్లా గ్రామ సేవకుల సంఘం నాయకులు సిఐటియుఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించినారు. జిల్లా అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి 11 నెలలు కావస్తుంది మా సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాసమస్యలు పరిష్కరించాలని అదే మాదిరిగా తెలంగాణలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి వారికి ప్రమోషన్లు కల్పించారు. మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్ఏలకు అన్యాయం చేసిందని వీఆర్ఏలకు డిఏ పెంచాల్సింది పోనిచ్చి రికవరీ చేయించడం చాలా అన్యాయమైన విషయం అన్నారు వీఆర్ఏలకు సమస్యలు పరిష్కరించడంలోవిఫలమయ్యారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సేవకులకు పని భారం ఎక్కువ పెంచినారు జీతాలు పెంచడంలో నిర్లక్ష్యంవహిస్తున్నాడు. ఇసుక ర్యాంపు డ్యూటీలు నైట్ డ్యూటీలు అదనముగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికైనా వీఆర్ఏలకు ఇవ్వాల్సిన ప్రమోషన్స్ పే స్కేలు జీతాలు26000 అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సిఐటియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే చెప్పిన వాగ్దానం అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం. అనంతరం జాయింట్ కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడమైనది.

## న్యాయవాద సమావేశానికి హాజరుకండి

**బద్వేలు లీగల్, జూన్ 25 ప్రభాతవార్త :**
జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశానుసారం ఆంధ్ర రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ సూచనల మేరకు కడప జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఉత్తర్వుల మేరకు బద్వేలు లీగల్ సర్వీస్ అథారిటీ ప్రస్తుత ఛైర్ పర్సన్ వారి సూచనల మేరకు బద్వేలు న్యాయస్థాన పరిధిలోని న్యాయవాదులందరూ తే.05/7/2025 దీన జరుగబోవు లోక్ అదాలత్ కార్యక్రమం నందు రాజీపడదగ్గ వివిధ వ్యాజ్యముల సత్వర పరిష్కార చర్యల విషయమై చర్చించుటకుగాను తే.26/6/2025 దీన సాయంత్రం 4 గంటల సమయంలో న్యాయస్థాన ప్రాంగణం నందు మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి అధ్యక్షతన జరుగబోవు సమావేశమునకు బద్వేలు బార్ అసోసియేషన్ సంబంధించిన యావన్మంది న్యాయవాదులు హాజరుకావలసినదిగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్ పర్సన్ మరియు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ తెలిపియున్నట్లు బద్వేలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి.ఎస్.క్రిష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బద్రి పల్లెలో పొలం పిలుస్తోంది



**చాపాడు. జూన్ 25. ప్రభాతవార్త:**
మండలంలోని భద్రిపల్లె, నేర్రవాడ గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులు, మెలకువలతోపాటు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి పద్మలత, భద్రి పల్లె సర్పంచ్ భర్త గుత్తి వీరనారాయణ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ పరిక్ష ఫలితాల్లో కేఎల్ఎం విద్యార్థినుల ప్రతిభ

**కడప జూన్ 25 ప్రభాతవార్త ః**
ఇటీవల విడుదలైన పాలి టెక్నిక్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో కేఎల్ఎం విద్యార్థినిలు మంచి మార్కులు సాధించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు కు చెందిన మహిమ 95 శాతం,రేష్మ 90 శాతం,దీపిక 85 శాతం మార్కులు సాధించారు. అలాగే కంప్యూటర్ సైన్సులో యక్షిత రెడ్డి 91 శాతం, మహేశ్వరి 90 శాతం, వెన్నెల 89 శాతం సాధించారు. ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్లో మనీషా 87 శాతం, వర్షిత 87 శాతం, ఇంద్రజ 84 శాతం సాధించారు. విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశా లకరస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి రత్నమ్మ,ప్రథమ సంవత్సర విభాగాధిపతి డి.ప్రభావతి విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యం



జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన సుగవాసి బాలసుబ్రమణ్యం

**రాజంపేట, జూన్ 25 ప్రభాతవార్త**
గత సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యం ఎట్టకేలకు బుధవారం వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలోని ముఖ్య నేతల సమక్షంలో సుగవాసి బాలసుబ్రమణ్యం వైయస్సార్ పార్టీలో చేరారు. బాలసుబ్రమణ్యం కు వైసిపి కండువా వేసి జగన్మోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన సందర్భంగా బాలసుబ్రమణ్యం జగన్మోహన్ రెడ్డికి భారీ పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,కడప ,అన్నమయ్య జిల్లాల పార్టీల అధ్యక్షులు కే.సురేష్ బాబు, ఆకేపాటి అమర్నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజాద్ భాష, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి,రఘురామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి, ఇంకా పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. వైసిపిలో బాలసుబ్రమణ్యం ఒక్కరే చేరారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాను ఏ పరిస్థితుల్లో వైసిపిలో చేరానో వర్గీయులకు తెలియజేసిన అనంతరం అందరితో కలిసి జగన్ను కలుస్తానని ఇదివరకే బాలసుబ్రమణ్యం చెప్పారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు



**బ్రహ్మంగారిమఠం జూన్ 25 ప్రభాతవార్త**
మండల అభివృద్ధి కార్యాలయం నందు మండల అధ్యక్షుడు వీర నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన వివిధ శాఖలతో గతంలో జరిగిన పనులను జరగవలసిన పనులను గురించి చర్చించారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర రావడంతో ఆయనను ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ చిలమల నారాయణ యాదవ్, సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ బ్రహ్మం గారి మఠం మండల రైతుల కోసం మార్కెట్ కమిటీ తరపున అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. నూతన గోడౌన్ ల నిర్మాణం చేపట్టి రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునేఅందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారం తో కృషి చేస్తాం. మార్కెట్ యార్డ్ నూతన ఏసీ గోడౌన్ నిర్మయం చేయాలనీ కూడ ఆలోచన చేస్తున్నాం. . ఈ కార్యక్రమంలోఎంపీడీవో వీర కిషోర్ , శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి,మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు , పంచాయతీ సెక్రటరీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్‌కు నిధులు మంజూరు

**దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:**
మండలంలోని దువ్వూరు కేసీ కెనాల్ నీటి సంఘం తరపున వివిధ పనులు చేసేందుకు 17లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు ఏఈ పవన్‌కుమార్ రెడ్డి తెలిపారు. పెద్ద జొన్నవరం గ్రామం వద్ద అలుగు వంకకు చెక్ డ్యాం నిర్మించేందుకు 8లక్షలు, మురళీనగర్ వద్ద ఉన్న కేసీ ఉప కాలువ వరకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణానికి 5లక్షలు అలాగే దువ్వూరులోని కంబైన్డ్ తూముకు అభివృద్ధి పరిచేందుకు గాను 4లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు ఏఈ తెలిపారు. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు.

## 27 మండల సమావేశం

**దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:**
ఈనెల 27వ తేదిన ఉదయం 11గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశం నందు మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, విద్య, వైద్యం, వెలుగు, హౌసింగ్, రెవెన్యూ, విద్యుత్ వంటి సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశం ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏల ధర్నా

**రాజంపేట,జూన్25 ప్రభాతవార్త**
సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏలు రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎనిమిది మండలాలు నుంచి గ్రామ సేవకులు పాల్గొన్నారు. ధర్నా నుద్దేశించి సిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. ఎన్నికల ముందర సమస్యలు పరిష్కారిస్తామని చెప్పి ఏడాదైనా గుర్తు కు రాలేదా అని ప్రశ్నించారు. గ్రామ రెవెన్యూ సహాయలకు 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదన్నారు. గత ప్రభుత్వంలో, జగన్మోహన్ రెడ్డి, 18000 పెంచుతానని ఒక్క రూపాయి పెంచలేదన్నారు. ప్రక్కన, ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుందన్నారు. దళిత ,గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, కనీస వేతనం, అమలు చేయకుండా, గౌరవ వేతనం పేరుతో 10,500తో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, విమర్శించారు, తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. . రాష్ట్ర ప్రభుత్వం, పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని, 10 గంటలకు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, 12 గంటలకు, పెంచడం, కార్మిక వ్యతిరేకం అన్నారు. దీనికి నిరసనగా, జూలై 9న, సార్వత్రిక సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి పంది కాళ్ళ మణి, పాల్గొని, న్యాయమైన సమస్యల కోసం, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, తెలిపారు. వీఆర్ఏ, రాజంపేట డివిజన్, అధ్యక్షులు, మధు, ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, పాల్గొని ప్రసంగించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శ్రీధర్ కి సమస్యలతో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ కార్యదర్శి కలిశెట్టి.లక్ష్మీకర్, కుమార్, బత్తిన. సుబ్రమణ్యం, బి. నాగరాజు, బలరాం, ఓబులవారిపల్లి, మండల కార్యదర్శి, మోడీ ప్రసాద్, రాంప్రసాద్, సుబ్రహ్మణ్యం, లావణ్య, పుల్లంపేట, వెంకటసుబ్బయ్య, శివయ్య, హరి, శ్రీను, వెంకటయ్య, చిట్వేలు, సుబ్బరాయుడు, చక్రపాణి, వెంకటరమణ, శివయ్య, పెనగలూరు, మల్లీ, కరిముల్లా, సుమలత, రాజంపేట, నరసింహులు, రమణయ్య, నందలూరు, రత్న, నరసింహులు, హరీష్, శ్రీను, పెంచల ప్రసాద్, సుండుపల్లి, నాగరాజు, అల్లా బకాస్, రమణ, తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలు

## ఉపాధ్యాయుల బదిలీలు సహజం

**దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లోనూ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లోనూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు సహజం అని అయిత పని చేయుచున్న చోట విద్యార్థులకు మంచి విద్యను అందించాలని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బదిలీపై వెళుతున్న 7మంది ఉపాధ్యాయులను సాటి సిబ్బంది విద్యార్థులు సన్మానించారు. హైస్కేల్‌లో పనిచేయుచున్న శ్రీధర్, ప్రతాప్, రమణ, దేవేంద్ర, రామసుబ్బయ్య, ఖాదర్ బాష, రామారావు వీరందరూ బదిలీలపై ఇతర హైస్కూల్‌లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, రిటైర్డ్ హెడ్మాష్టర్ వీరయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

